కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 04, జూన్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం..

2 లో

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం



## నేలకొండపల్లి పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నేలకొండపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా ఇచ్చారు. నేలకొండపల్లి మండలంలో సోమవారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా కొత్తకొత్తూరు , మంగాపురం తండా, రాయగూడెం, అప్పలనరసింహాపురం, కొంగర, కట్టుకాచారం, బుద్దారం, చెరువుమదారం, రాజారాంపేట, అజయ్ తండా, భైరవునిపల్లి, తిరుమలపురం, పైనంపల్లి, రామచంద్రాపురం, సుర్దేపల్లి, పాత కొత్తూరు, చెన్నారం గ్రామాల్లో పర్యటించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల వేళ ఇచ్చిన మాట ప్రకారం న్యాయమైన కోరికలు అన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఏడాదిలోపు పాలేరులోని అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. రూ. 22. 5 కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రోహిణి కార్తెలోనే వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. అనేక కష్టాలు, నష్టాలు పడి తనను మంచి మెజారిటీతో గెలిపించారని, ప్రజలు ఇచ్చిన అవకాశంతోనే తాను మిగతా 2లో..



## సిపిఐ ఆధ్వర్యంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలంటూ బ్యాంకు ముందు ధర్నా

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** రాష్ట ప్రభుత్వం ప్రకటించిన 2 లక్ష ల రైతు రుణాలను వెంటనే మాఫీ చేసి , రైతులకు కొత్త రుణాలను అందించాలని డిమాండ్ చేస్తు సిపిఐ మండల పార్టీ ఆద్వర్యంలో సోమవారం స్థానిక గ్రామీణ వికాస్ బ్యాంక్ ముందు నిర్వహించిన ధర్నా నిర్వహించారు అనంతరం సిపిఐ రాష్ట సమితి సభ్యుడు కట్టే బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ చేయాలని, వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో రైతులకు ఆగస్టు లో రుణమాఫీ చేస్తే అప్పటివరకు వరినాట్లు పూర్తయితాయని కావున రాష్ట్ర ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేసి కొత్త రుణాలు రైతులకు ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో గార్ల మండల సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, బిక్షం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు: నున్నా



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జూన్ నెలంతా సిపిఎం కార్యకర్తలకు, శ్రేణులకు రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. పార్టీ రాజకీయ విద్యా విభాగం సమావేశం సోమవారం నాడు అఫ్జల్ అధ్యక్షతన సుందరయ్య భవనంలో జరిగింది. ఈ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మిగతా 2లో..

## 2024 పాలీసెట్ ఫలితాలలో త్రివేణికి స్టేట్ ర్యాంకులు

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

సోమవారం విడుదలైన తెలంగాణ పాలీసెట్ ఫలితాల్లో ఖమ్మం నగరానికి చెందిన త్రివేణి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ విజయకేతనం ఎగురవేశారు. వీరిలో మోక్షత సాయి 118 మార్కులతో రాష్ట్రస్థాయి10వ ర్యాంక్,వి యస్ యస్ లక్ష్మి 113 మార్కులతో 70వ ర్యాంక్, నేహా శ్రీ 105 మార్కులతో 497 ర్యాంక్ మిగతా 2లో..



# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

ఈ స్థాయిలో ఉన్నానని వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు నుంచి అత్యధిక మెజారిటీ రాబోతోందని చెప్పారు. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదవారికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్ కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. ఓడిపోయిన విషయాన్ని మరిచి బీఆర్ఎస్ నేతలు ఇంకా అహంకార ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. కల్లబొల్లి మాటలతో ఇంకా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్ల పాటు పేదలను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఓట్లు అడిగే హక్కు లేదని మండిపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 2024 పాలీసెట్ ఫలితాలలో త్రివేణికి స్టేట్ ర్యాంకులు

(మొదటిపేజీ తరువాయి..)

సాయి సాత్విక 98 మార్కులతో 585 ర్యాంకు ఎం వెంకటేశ్వర్లు 101 మార్కులతో 594 ర్యాంకు అభిరాం 101 మార్కులతో 721 వ ర్యాంకు సాధించారు. ఈ ఫలితాలలో 100 పైన మార్కులు సాధించిన విద్యార్థుల ఆరుగురు 90 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 9 మంది 5000 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 15 మంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ఏ పరీక్షలలోనైనా ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యున్నత ర్యాంకులను సాధించగలరని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజేతలను అభినందించారు.

# మృత్యుంజయ స్వామి (శివాలయం) దేవాలయంలో అన్నదాన కార్యక్రమం





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** అన్ని దానాలలోకెల్ల అన్నదానం మహాదానమని పబ్బతి రమేష్, మైనీడి జగన్మోహన్రావు, ఆలయ సిబ్బంది రాధా దేవాలయ అర్చకులు సత్యనారాయణ శర్మ అన్నారు. సోమవారం మధిర పట్టణంలోని మృత్యుంజయ స్వామి దేవాలయం నందు దాతలు వేముల లక్ష్మి కుమారుడు వేముల నవీన్ కుమార్, పూజిత రాణి కుమార్తెలు ఋగ్వేద సాయి గార్గి శ్రీనిక, ముంగి మారయ్య ముత్యాలు వెంకటేష్ భవ్య కుమార్తె శర్వాణి, గోగుల శోభారాణి సుజా రంజిత బస్వంత్ శివశంకర్ సకాలంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో భక్తులకు వివిధ రకాల వారికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషదాయకం అని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నారు. ముందుగా సోమవారం స్వామివారికి శివాలయం లో అభిషేకం కార్యక్రమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమంలో సుమారు వందమంది పైగా అన్నప్రసాదం స్వీకరించడం చాలా ఆనందంగా ఉందని దాతలు తెలిపారు.

# సిపిఎం కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు: నున్నా

(మొదటిపేజీ తరువాయి..)

నేడు అధికారంలో వున్న మతోన్మాద పాలకులు, వారికి కొమ్ముగాస్తున్న కార్పొరేట్ వ్యక్తులు, సమాజాన్ని శాస్త్ర సాంకేతిక రంగాల నుండి దూరంగా మత భావాల వైపు మళ్లించే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం ప్రజలను చ్కైతన్య భావాలవైపు మళ్ళించకుండా పక్కదారులు పట్టించే విధంగా సాహితీ, సాంస్కృతిక రంగాలను, ఎలక్ట్రానిక్ మీడియా, సినిమా రంగాలను తమ గుప్పెట్లో పెట్టుకుందని, ప్రతిదీ వ్యాపారం చేస్తున్నదని, దీని వల్ల ప్రజలలో శాస్త్రీ అవగాహన సన్నగిల్లి ఏ వర్గాల కోసం ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయో తెలుసుకోలేక పోతున్నారన్నారు. ఈ ప్రభుత్వ విధానాలను నిశితంగా పరిశీలించడం, స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవల్సిన అవసరం అన్ని వర్గాలపై ప్రజలపై ఉందన్నారు. ప్రభుత్వ విధానాలపై శాస్త్రీయ అవగాహనతో, సంపూర్ణ పరిశీలనతో పత్రికలు, కవులు, కళాకారులు, సాహితీవేత్తలు ముందుకు వచ్చి, అభ్యుదయ భావాలతో, పోరాటోన్ముఖుల్కె ముందుకు సాగినప్పుడే ఈ పాల్గవర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు బలోపేతం అవుతాయని అన్నారు. ఈ విష సంస్కృతిని నిలువరించాలంటే అందరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ ఉద్దేశ్యంతోనే పార్టీ శ్రేణులకు వర్తమాన జాతీయ, రాష్ట్ర రాజకీయాలు, మతం%-%మతోన్మాదం, ఆర్థిక సంస్కరణలు%-%వాటి ప్రభావం, భారత భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అనే అంశాలపై రాజకీయ శిక్షణ తరగతులు గ్రామ, మండల స్థాయిలో జూన్ 1 నుండి 30వ తేదీ వరకు, జిల్లా స్థాయిలో జుల్కె రెండవ వారంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ తరగతులు కార్యకర్తలలో సంపూర్ణ అవగాహన కల్పించడంతో పాటు, ప్రజా ఉద్యమాలలో మమేకమై పనిచేసేందుకు ఉపయోగపడతాయని అన్నారు. నెల రోజులపాటు జరిగే రాజకీయ విద్య శిక్షణ తరగతులలో మొదటి విడత జూన్ 5వ తేదీన శిక్షణా తరగతులు బోధించే టీచర్లకు శిక్షణ శిబిరం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శిలు, మండల ఇన్ఛార్జ్లు మరియు వివిధ అంశాలపై బోధించే టీచర్లు పాల్గొంటారని అన్నారు. ఈ సమావేశంలో రాజకీయ విద్య విభాగం జిల్లా కన్వీనర్ బండారు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు టిఎల్ నరసయ్య, యర్రా శ్రీనివాసరావు, ఆర్టీసీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం..



- **కాంట్రాక్టర్ తో కుమ్మక్కై నాణ్యత ప్రమాణాలు పాటించని ఆర్ అండ్ బి అధికారులు**

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మధిర నందిగామ రోడ్డు రాయపట్నం పొలిమేర్ల వద్ద కల్వర్టును నిర్మిస్తూ వాహనదారులు ప్రయాణించేందుకు ప్రక్కన తాత్కాలికమైన రోడ్డుకు కంకర తో రోడ్డు వేయవలసి ఉండగా అధికారులు జారే మట్టితో నింపడంతో అటు వాహందారులకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాత్రి కురిసిన వర్షంతో ఇటుగా ప్రయాణించే వాహనదారులు వరద మట్టిలో వాహనాలు అనేక ప్రమాదాలకు గురి అవుతూ జారి కింద పడుతున్నారు. ఇటుగా వెళ్లే వాహనాలు బిక్కుబిక్కుమంటూ జాగ్రత్తగా తీసుకొని పోవాల్సి వస్తుంది. పక్కన నిర్మించే కల్వర్టు కోసం సాదాసీదాగా ఈ రోడ్డు వేయడంతో ప్రయాణికులు వాహనదారులు ఇబ్బంది పడవలసిన పరిస్థితులు ఉన్నాయి. ఈ విషయంపై అధికారులు తక్షణమే స్పందించి ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగించకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రయాణికుల విజ్ఞప్తి చేస్తున్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ ముగింపు వేడుకలు

- జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ చేతుల మీదుగా పలువురు తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం
- మానసిక,వృద్ధ ఆశ్రమాలలో పండ్లు పంపిణీ.





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** భారత రాష్ట్ర సమితి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మదిర నియోజకవర్గ కేంద్రంలో సోమవారం మదిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ ముగింపు వేడుకలను నిర్వహించారు. మొదటిగా పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులు గడ్డం భద్రయ్య దంపతులకు, మందడపు రామారావు లను ఘనంగా సన్మానించారు, అనంతరం మదర్ తెరిసా మానసిక వికలాంగుల కేంద్రం, ఆదరణ ఫౌండేషన్,ఆర్కే ఫౌండేషన్లలో మానసిక వికలాంగులకు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు, మధిర టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లపోతుల వెంకటేశ్వరరావు, కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు,మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యన్నం శెట్టి అప్పారావు, కౌన్సిలర్ సయ్యద్ ఇక్బాల్,మాజీ శివాలయ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి,ఎంపీటీసీ నాగేశ్వరావు, నాయకులు జేవీ రెడ్డి,జగన్మోహన్ రావు, నారాయణరావు,ముత్తవరపు ప్యారి,నాగులవంచ రామారావు, ఆవులు రామకృష్ణ,వేల్పుల శివ, ఉమామహేశ్వర్ రెడ్డి, బత్తుల శ్రీనివాసరావు,కోల కొండ, చిదిరాల రాంబాబు,కంచ రమేష్,రామల ప్రకాష్,ముంగి రాంబాబు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైకు బహుకరించిన కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ మధిర నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవ కార్యక్రమంలో 10,000 రూపాయల విలువైన నూతన మైక్ సెట్‌ను మధిర 14వ వార్డు కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరావు మధిర నియోజకవర్గ టీటీడీపీ కార్యాలయానికి బహుకరించారు. ఈ మైక్ సెట్ ను టీటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం చేతుల మీదుగా మధిర నియోజకవర్గ కార్యాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ నిత్యం మన సమావేశాలు మైకు తోనే అవసరం ఉన్న దృష్ట్యా మైకు సెట్టును అంద చేసిన కౌన్సిలర్ను అభినందించారు. రాబోయే కాలంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఒక శక్తిగా అవతరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మల్లాది హనుమంతరావు, చెరుకూరి కృష్ణారావు, సీనియర్ టీడీపీ నాయకులు నాగులొంచ్ శ్రీనివాసరావు, కోటేశ్వరరావు తదితరులు మొదటినుండి పార్టీ బలోపేతానికి అండ దండ లందిస్తున్ననాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## మున్సిపాలిటీలోని పారిశుధ్యం పనులు పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్ కోనా ధని కుమార్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు మధిర పట్టణంలో నెలకొన్న అపరిశుభ్రతను కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యవేక్షణలో మున్సిపాలిటీ కమిషనర్ వారి సిబ్బంది సోమవారం 15వ వార్డ్ నందు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోన దని కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో రానున్న వర్షాకాలం దృశ్య అధికారులు చెత్తా చెదార లను తొలగించాలని నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని ప్రజలకు ఇబ్బందులకు రాకుండా చూసే విధంగా అధికారులు సిబ్బందితో పేర్కొన్న చెత్తను తొలగించాలని. అదేవిధంగా మధిర పట్టణాన్ని పారిశుధ్యరహిత పట్టణముగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనా ధని కుమార్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు మాగం ప్రసాద్, సిద్ధంశెట్టి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు సన్మానాలతో సరిపెట్టక అన్ని విధాలుగా ఆదుకోవాలి..



- తెలంగాణ ఉద్యమకారుడు న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎనలేని కృషి సల్పిన ఉద్యమకారులను గత ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం విచారకరమని ఇప్పటికైనా గెలిచిన ప్రభుత్వం రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారులను అన్ని రకాలుగా ఆదుకోవాలని సోమవారం గార్ల వర్తక సంఘం భవన్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గుగులోతు శ్రీను నిర్వహించిన కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు అన్నారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా వాగ్దానాలు చేసిందని మేము పాలనకు వస్తే ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఉద్యమకారులకు పెన్షన్స్ .ఉచిత గృహాలు గృహస్థలాలు రవాణా ఉచిత సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని వాటిని వెంటనే అమలు పరచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన కోరారు...

## మధిర ఇండోర్ స్టేడియం నందు ముగిసిన వేసవి బ్యాడ్మింటన్ ,కబడ్డీ శిక్షణ శిబిరం



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:**మధిర గ్రీన్ఫీల్డ్ ఇండోర్ స్టేడియం లో బ్యాట్మెంటన్, కబడ్డీ వేసవి శిక్షణ శిబిరం ఈరోజుతో ముగిసినది. మే ఒకటిన నుండి ప్రారంబోయిన ఈ శిక్షణా శిబిరానికి ప్రతిరోజు ఉదయం సాయంత్రానికి దాదాపుగా అరవై మంది పైగా విద్యార్థులు శిక్షణలో పాల్గొన్నారు . ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యూత్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ శ్రీ టి. సునీల్ రెడ్డి హాజరై శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు అందరిని అభినందించినారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి వారికి మెడల్స్ ప్రధానం చేసినారు . శిక్షణలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీ టి .సునీల్ రెడ్డి , మధిర ఇండోర్ స్టేడియం ఇన్చార్జి బ్యాడ్మింటన్ కోచ్ శ్రీ వై. చిన్ని , స్టేడియం సిబ్బంది పి . గోపి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మధిర ఆర్ అండ్ బి అధికారులారా ఇకనైనా మొద్దు నిద్ర వీడండి- రైల్వే ఓవర్ బ్రిడ్జ్ మీద ఆక్సిడెంట్‌లను ఆపండి

- **పాలకులారా ప్రజల ప్రాణాలను రక్షించండి: జిల్లా సిపిఐ నాయకులు బెజవాడ రవి డిమాండ్.**

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా భాధ్యతలు నిర్వహిస్తున్న గౌరవనీయులు భట్టి విక్రమార్క ఇలాకాలో మధిర నడిబొడ్డున ఉన్నటువంటి రైల్వే ఓవర్ బ్రిడ్జి మీద పడిన గుంటలను ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వలన పుడ్చకపోవడం తో ప్రతిరోజు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే ఆర్ఓబి పై వందల సంఖ్యలో జరిగిన వాహన ప్రమాదాల్లో ఎంతోమంది క్షత గాత్రులైనారని, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని సిపిఐ జిల్లా నాయకులు బెజవాడ రవి అన్నారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇదే నిర్లక్ష్యం



చూపించిన అధికారులు ఇప్పటి ప్రజాప్రభుత్వం అని గొప్పగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం లో సాక్షాత్తు ఈ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో అదే అధికారులు,అదేనిర్లక్ష్యం వలన ప్రజలు ప్రతిరోజు ప్రమాదాల బారినపడుతున్నారనన్నారు.ఒకపక్క సోషల్ మీడియా, ప్రధాన పత్రికలు ఆర్ఓబి పై జరిగే ప్రమాదాలను నివారించేందుకు ఆర్ అండ్ బి అధికారులు, పాలకులు తగిన చర్యలు తీసుకోవాలని మొత్తుకుంటున్న ఆర్%e%బి అధికారుల చెవులకు వినిపించకపోవడం చూస్తుంటే ఇక్కడి అధికారులు ఎంత మొద్దునిద్రలో ఉన్నారో అర్థమౌతుందని విమర్శించారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి తక్షణమే కనీస మరమ్మతులు నిర్వహించి భవిష్యత్తులో ప్రమాదాలు జరుగకుండా ఆపాలని లేకుంటే మీ మొద్దు నిద్రవీడేవరకు సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఆందోళనలకు పిలుపునిస్తామని బెజవాడ రవి అధికారులను హెచ్చరించారు.

## గార్ల మండలం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవల ఉత్సవాల సందర్భంగా గార్ల మండలంలోని స్థానిక వర్తక సంఘంలో సోమవారం తెలంగాణ ఉద్యమకారులకు ఘనంగా శాలువాలతో చిరు సన్మానం చేసిన యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుగులోత్ శ్రీను అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే కోరం కనకయ్య మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ దృష్టికి తీసుకువెళ్లి సీఎం రేవంత్ రెడ్డి చెప్పి సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత మీకు ఇచ్చేటట్లు కృషి చేస్తామని తెలిపారు.

**సన్మాన గ్రహీతలు**

గుగులోతు సక్రు, తోడేటి శ్రీను, గిన్నారపు మురళి తారక రామారావు, రూపన్ శంకర్, జంపాల వెంకన్న, కోల కుమార్ గౌడ్, జగదీష్, ప్రశాంత్, ఓంకార్, జహంగీర్, విద్యాసాగర్, యాకూబ్ పాషా, వజ్రం సార్, ఇమ్రాన్, కోటేష్, రవి, సురేందర్, వీరస్వామి, శ్రీను, మల్లి బాబు, వెంకట్, సర్వర్ బెగ్, జానీ, వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర మాణిక్యరావు, గుడిచుట్టూ నవీన్ యాదవ్ టిపిసిసి సోషల్ మీడియా గార్ల మండల కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో పాల్గొన్న గార్ల బిఆర్ఎస్ నాయకులు...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారాస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవిత ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో గార్ల మండల మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, సంగిశెట్టి ప్రభాకర్, మహబూబాబాద్ జెడ్పి చైర్మన్ కుమారి ఆంగోత్ బిందు బయ్యారం సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఆంగోత్ శ్రీకాంత్ నాయక్ ,ఏనుగుల ఐలయ్య ,యూత్ అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్ ,బాలాజీ పేట మాజీ సర్పంచ్ జగన్ వీరబాబు గారు తదితరులు పాల్గొన్నారు..

# ఖమ్మం జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** సోమవారం ఖమ్మం పట్టణంలోని చెరువు బజార్ దగ్గర ఉన్న గ్లోబల్ హెల్పింగ్ సెంటర్ హాల్లో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సినిమా ఖమ్మం జిల్లా నిర్మాణ కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దొడ్డి కొమరయ్య సినిమా దర్శకులు ఎం సేనాపతి హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న సబ్బండ వర్గాల కులాలను ఐక్యం చేస్తూ వారిని సహనిర్మాతులని చేస్తూ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు . అనంతరం చిత్ర నిర్మాణ జిల్లా కమిటీని ప్రకటించారు . జిల్లా గౌరవ సలహాదారులుగా డాక్టర్ ఖిజరుల్లా డాక్టర్ , జిల్లా చైర్మన్గా భానోత్ భద్రునాయక్ , జిల్లా వైస్ చైర్మన్ గా పెళ్లూరి విజయ్ కుమార్



, జిల్లా కన్వీనర్ గా షేక్ అబ్దుల్ రెహమాన్ , జిల్లా కో- కన్వీనర్ గా మామిడాల ఝాన్సీ , జిల్లా కార్యవర్గ సభ్యులుగా భూక్య ఉపేంద్ర బాయ్ , ఎస్.కె జమీల్ , మీగడ రామారావు , రెడ్డి బోయిన వరలక్ష్మి , మేకల రమాదేవి , గన్నోజు గోవిందమ్మ , కొప్పుల నాగమణి , దామల్ల జయ , గద్దె వెంకట్రామయ్య , కామన అనంతలక్ష్మి , మంద కల్పన , ఎస్.కె నాజీమా , కలకోటి స్పందన , మాలోతు జ్యోతి , ఎస్ కే యాషన్ , బానోతు త్రివేణి , చౌదం పద్మ , బానోత్ జ్యోతి , భుఖ్య లలితాల , దాగూర్ కోటేశ్వరరావు లను కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పోడు రైతులపై బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదు

- అటవీ శాఖ అధికారులు తమ వైఖరిని మార్చుకోవాలి.
- పోడు రైతులకు అండగా నిలబడతాం
- సిపిఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం



**వైరా, కెరటం న్యూస్:** కారేపల్లి మండలంలోని పోడు రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని, నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేస్తున్న అటవీ శాఖ అధికారులు తమ వైఖరిని మార్చుకోవాలని, పోడు రైతులకు సిపిఎం పార్టీ అండగా నిలబడుతుందని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం అన్నారు. గత అనేక దశాబ్దాలుగా పోడు భూములు సాగు చేసి జీవిస్తున్న పేద గిరిజన రైతులను గత పది సంవత్సరాల కాలం గత రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, వాటిని అధిగమించి తమ భూములు సాగు చేస్తున్న రైతులపై కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నేడు గత ప్రభుత్వం తరహాలోనే పోడు రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని పోడు రైతుల ఉద్యమ నేత భూక్యా వీరభద్రం విమర్శించారు. కారేపల్లి మండల వ్యాప్తంగా పోడు రైతులకు అటవీ శాఖ అధికారులు నోటీసులు ఇచ్చి భూములు ఖాళీ చేయాలని హుకుం జారీ చేయటానికి సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు. 2016-17 సంవత్సరంలో కారేపల్లి మండల కేంద్రంలో పోరాడి సాధించుకున్న పోడు భూములను ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చి ఫారెస్ట్ ఆఫీస్ చుట్టూ పేద రైతును తిప్పు కోవటం సరైంది కాదని, ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు తమ వైఖరిని మార్చుకోవాలని హేతువు పలికారు. పోడు రైతులకు ఇచ్చిన నోటీసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు తమ పద్ధతిని మార్చుకోకపోతే రైతుల పక్షాన సిపిఎం నాయకత్వాన రైతులందరినీ ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని, ప్రభుత్వ, అటవీ శాఖ వైఖరిని తిప్పికొడతామని ఆయన తెలిపారు. పోడు రైతులు రాష్ట్ర ప్రభుత్వం,అటవీశాఖ అధికారుల వైఖరికి భయపడాల్సిన అవసరం లేదని, రైతులకు సిపిఎం అండగా ఉంటుందని సోమవారం భూక్యా వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి బలరాం నాయక్ కి ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపిన గార్ల కాంగ్రెస్ నేతలు...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** కేంద్ర మాజీ మంత్రివర్యులు మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి కాబోయే ఎంపీ పోరిక బలరాం నాయక్ ని సోమవారం వారి నివాసానికి వెళ్లి ముందస్తుగా వారి కి పూలమాలలు వేసి, శాలువా కప్పి శు భాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్ల మండల కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణా గౌడ్ మరియు సీనియర్ నాయకులు జర్పుల్ పృథ్వీరాజ్ నాయక్ తదితరులు ఉన్నారు..

## సత్తా చాటిన ప్రగతి విద్యాలయం విద్యార్థిని



**గుండాల, కెరటం న్యూస్ ప్రతినిధి:** మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయం విద్యార్థులు ఆరో తరగతి ఏకలవ్య స్కూల్ ప్రవేశపరీక్షలో విద్యార్థి విజయకేతనం ఎగరవేశారు, ఏకలవ్య పాఠశాలలో ఎంపికైన ప్రగతి విద్యాలయం విద్యార్థిని శ్రీరంగం లక్ష్మీ ప్రసన్నను ఎంపీపీ ముక్తి సత్యం మరియు పాఠశాల కరస్పాండెంట్ తాటిపల్లి సత్యం అభినందించారు. అదేవిధంగా గురుకుల ప్రవేశ పరీక్షల 15 మంది విద్యార్థులు సీట్ సాధించడం జరిగింది. మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహిస్తున్న నవోదయ, గురుకుల, సైనిక, ఏకలవ్య, విద్యాలయాలు నిర్వహించే ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక తరగతులు శిక్షణ ఇస్తున్నట్లు కరస్పాండెంట్ తాటిపల్లి సత్యం,తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముక్తి సత్యం మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ ప్రిన్సిపాల్ కి సన్మాన కార్యక్రమం




**జగిత్యాల, కెరటం న్యూస్ ప్రతినిధి:** జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ జగిత్యాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిట్ల ప్రభాకర్ ని ఈసీఈ మూడో సంవత్సరం విద్యార్థులు జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ జగిత్యాలలో ఇటీవల నూతనంగా నియమించబడిన ప్రిన్సిపాల్ డాక్టర్ బిట్ల ప్రభాకర్ ని ఇదే కాలేజీలో మూడో సంవత్సరం ఈసీఈ చదువుతున్న విద్యార్థులు సోమవారం ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మీరంతా బాగా చదువుకుని అభివృద్ధిలోకి రావాలని అదేవిధంగా కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సాయి సంజయ్, వినయ్ నవీన్ సాయి తేజ రాజేష్ మరియు ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈర్య నాయక్‌కు నివాళులు



**రఘునాథ పాలెం, కెరటం న్యూస్:** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం శివాయి గూడెం గ్రామంలో నిన్న కాంగ్రెస్ గుండాల దాడి లలో మరణించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తేజావత్ ఈర్య నాయక్ పార్థవదేహానికి పూలమాలలతో నివాళులర్పించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డీసీసీబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం నగర భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు పగడాల నాగరాజు తదితరులు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మక్బూల్, కూరాకుల వలరాజు, కన్నం ప్రసన్న కృష్ణ, మోతారపు సుధాకర్, గ్రామ మాజీ సర్పంచ్ ప్రదీప్ ,బోజెడ్ల రామ్మోహన్ ,బాల్దె నాగేశ్వరావు ch ఉదయ్ కుమార్ , రమేష్ ,వెంకట్,నరమళ్ళ వెంకన్న ,వీరేందర్ ,తిరుమల్, గ్రామ నాయకుడు ఆకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.